క్లుప్తంగా

35 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

చేబ్రోలు: నిబంధనలకు విరుద్ధంగా పేదలకు అందించే రేషన్ బియ్యంను తరలిస్తున్న ఏడు గురిపై చేబ్రోలు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం మండల పరిధిలోని పాతరెడ్డి పాలెం నుంచి బియ్యం తరలిస్తున్నట్లు విజి లెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు, రెవెన్యూ, పోలీసు లకు సమాచారం అందటంతో దాడి చేశారు. మినీ లారీలో తరలిస్తున్న 35బస్తాల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని సివిల్ సప్లయి అధికారులకు అప్పగించారు. రేషన్ బియ్యం తరలింపునకు బాధ్యులైన ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.ఆ నంద్ తెలిపారు.

దాడిపై కేసు నమోదు

పొన్నూరు: దాడిపై కేసు నమోదైన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం మండల పరిధిలోని ములుకు దురు గ్రామానికి చెందిన కందుల వెంకట సుబ్బారావుపై అదే గ్రామానికి చెందిన గౌతమ్ దాడి చేసి గాయపర్చాడు. ఈమేరకు వెంకట సుబ్బారావు సోమవారం ఫిర్యాదుతో రూరల్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నాట్లు ఎస్ఐ భార్గవ్ తెలిపారు.

నగదు చోరీపై కేసు నమోదు

పొన్నూరు: నగదు చోరీపై కేసు నమోదైన సం ఘటన పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీలక్ష్మీ సినిమా హాల్‌లో గత రెండు రోజులుగా వచ్చిన కలెక్షన్ రూ.2.70లక్షలను బుకింగ్ వద్ద పెట్టి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని మేనే జర్ శ్రీహరి పట్టణ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబి తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెదకాకాని: పేకాటాడుతున్న తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకున్న సంఘటన పెదకాకాని పోలీసుస్టేషన్ పరిధిలోని ఆటోనగర్‌లో చోటు చేసుకుంది. గుంటూరు ఆటోనగర్‌లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిం ది. ముందస్తు సమాచారం అందుకున్న పోలీ సులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఈ దాడుల్లో పెదకాకాని, గుంటూరు ప్రాంతాలకు చెందిన తొమ్మిది మంది పట్టు బడ్డారు. వారి వద్ద నుంచి రూ. 53,460 స్వాధీనం చేసుకు న్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు సోమవారం సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

పొన్నూరు: ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ పోలీస్‌స్టే షన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు పట్టణంలోని ఆలూరు రోడ్డులో నివాసం ఉంటున్న కగ్గా దుర్గారావు(40) గత నాలుగు రోజుల నుంచి కనపడటం లేదని అతని తల్లి వీరమ్మ పట్టణ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేయగా ఆలూరు రోడ్డులోని తుంగభద్ర కాలువలో స్నానం చేసేం దుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉన్నట్లు కనుగొన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్‌లు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ బాబి తెలిపారు.

విశ్రాంత ఉద్యోగి ఇంట్లో చోరీ



తాడేపల్లి రూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెంలో నివాసముండే బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఆ ఉద్యోగి గుర్తించి మంగళగిరి రూరల్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాలు.. తాడేపల్లి సత్య సాయి ఉద్యోగ విరమణ అనంతరం యర్రబాలెం అంబటి నగర్, మసీదు వీధిలో ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్నాడు. ఈనెల 13వ తేదీ హైదరాబాద్‌లో ఉంటున్న కుమార్తె ఇంటికి సత్యసాయి, ఆయన భార్య లలిత ఇద్దరూ వెళ్లారు. 16వ తేదీ ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చి చూడగా ప్రధాన ద్వారం తలుపులకు వేసిన తాళం పగు లకొట్టి ఉండడాన్ని గమనించి మంగళగిరి రూరల్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. సమా చారం అందుకున్న ఎస్ఐ విజయ్‌కుమార్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సత్యసాయి ఇంట్లో బీరువాలో 75 వేల రూపాయల నగదు ఉందని, ఒక బ్రాస్‌లెట్ ఉందని, ఒక చోట 25 వేల రూపాయలు, మరో చోట 50 వేలు ఉన్నట్లు వివరించారు. పోలీసులు క్లూస్ టీమ్‌కు పిలిపించి వేలిముద్రలు సేకరించారు. అనంతరం సత్యసాయి బీరువాలో తనిఖీ చేయగా కేవలం 25 వేల రూపాయలు పోయినట్లు గుర్తించారు. బ్రాస్‌లెట్, మరో 50 వేల రూపాయలు, కాటన్(దూది)లో ఉం చారు. ఆ కాటన్‌ను బయటకు తీసి మంచం మీద పడవేయడంతో బ్రాస్‌లెట్, 50వేల రూపాయలు నగదు ఉండడంతో పోలీసులు సత్యసాయి ఊపిరి పీల్చుకున్నారు. ఆ డబ్బులు, బ్రాస్‌లెట్ దూదిలో ఉంచడం వల్ల పోలేదని లేకపోతే అవి కూడా చోరీకి గుర యేవని సత్యసాయి వివరించారు. జరిగిన ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సరదా.. సరదాగా సంక్రాంతి



ఎన్టీఆర్ స్టేడియంలో ఉత్సవాలను తిలకిస్తున్న మేయర్ కావటి, లాలుపురం రాము, ఎమ్మెల్యే మద్దాళి గిరి, యార్డు చైర్మన్ ఏసురత్నం, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



ఉత్సవాలను తిలకిస్తున్న న్యాయమూర్తి రామగోపాల్, కుటుంబసభ్యులు



శలపాడు గ్రామంలోని సీతారామస్వామి దేవస్థా నంలో ప్రత్యేక పూజలు అందుకున్న స్వామి



చల్లావారిపాలెంలో వేలంలో లడ్డూ దక్కించుకున్న పార్థురెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎన్టీఆర్ స్టేడియంలో సందడే.. సందడి

గుంటూరు రూరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా నల్లపాడు చల్లావారిపాలెం గ్రామ ప్రజలు సంయు క్తంగా నిర్వహించే వేడుకల్లో భాగంగా పుట్టలమ్మత ల్లి గంటాలమ్మతల్లి అమ్మవారి ఉత్సవాలను కనుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆది వారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం మొక్కపాటి బ్రహ్మంగారి బృందం కోలాటం ప్రేక్షకులను ఆకట్టు కుంది. సాయంత్రం యడ్లపల్లి నేంద్రశర్మ నేతృత్వం లో అమ్మవారి వద్ద ఐదురోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డు వేలం నిర్వహించారు. పోటీ పోటీగా సాగిన లడ్డు వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హోరా హోరీగా సాగిన పాటలో అమ్మవారి వద్ద పూజలందుకున్న లడ్డును గ్రామానికి చెందిన చల్లా పార్థురెడ్డి రూ.12.40 లక్ష లకు కై వశం చేసుకున్నారు. అమ్మవారి లడ్డును పాడుకున్న భక్తుడిని సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇంటూరి అంజిరెడ్డి, గ్రామంలోని భక్తులు తదితరులు పాల్గొన్నారు. సోమవారం కార్యక్ర మాల్లో భాగంగా టీవీ నటులు, జబర్దస్త్ ఫేం నటుల స్కిట్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో 100 అడుగుల విద్యుత్ ప్రభ ఆకర్షణీయం గా నిలిచింది. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

చేబ్రోలులో...

చేబ్రోలు: సంక్రాంతి వేడుకలను చేబ్రోలు మండలం లో ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శేకూరు గ్రామ పరి ధిలోని చెన్నకేశవస్వామి దేవస్థానంలో, శలపా డులోని కోదండరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చేబ్రోలులోని నాగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సంక్రాంతి సందర్భంగా సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు, బంధువర్గం అంతా స్వగ్రామాలకు చేరటంతో ఇంటిల్లిపాలిది బంధువర్గంతో కళకళ లాడింది. పండుగకు మూడు రోజులు సెలవులు రావటంతో పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మహిళలు గ్రామాల బాట పట్టారు. ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. ఆట పాటలతో పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ సెలవులను గడిపారు.

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సం క్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గత ఐదు రోజుల పాటు వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో, భోగి మంటలతో, గంగిరెద్దు విన్యాసాలతో, కళా కారుల నృత్యాలతో స్టేడియం ప్రాంగణం అంతా నగర ప్రజలకు కనువిందు చేసింది. చివరి రోజైన ఆదివారం స్టార్ నైట్ హంగామాలో తమ గానం తో, నృత్యాలతో గాయకులు సింహా, శ్రావణ భార్గ వి, సమీరా భరద్వాజ్ అలరించారు. సంక్రాంతి శోభను నగరానికి తెచ్చిన నగర మేయర్ కావటి మనోహర్ నాయుడిని, కమిషనర్ కీర్తి చేకూరిని, అధికార, ప్రజాప్రతినిధుల్ని నగరవాసులు అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి, నాలుగవ అడిషనల్ జిల్లా జడ్జి రామ్ గోపాల్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతరామాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నగరంలో అంబరాన్నంటిన సంబరాలు

పాత గుంటూరు: సంబరాల సంక్రాంతి వెలు గులు నింపింది. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులతో నగరం సందడిగా మారింది. ప్రతి ఇల్లు పిండి వంటలు, రంగవల్లులతో కళకళలాడాయి. ఆత్మీ యమ కలయికలు, హరిదాసు కీర్తనలు, గంగి రెద్దుల విన్యాసాలు, ఆటపాటలతో పండుగను పట్టణ ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో మకర జ్యోతిని వెలిగించారు,

అయ్యప్ప శరణుఘోషతో మకరజ్యోతి దర్శనం

బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవా లయం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం భారతి ధార్మిక విజ్ఞానపరిషత్ వ్యవస్థాపకులు బొ ల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ పాలకమండలి సంయుక్తంగా నిర్వహి స్తున్న ధనుర్మాస మహోత్సవాలలో విఘ్నేశ్వర పూజ, గంగిరెద్దుల విన్యాలాలు, అయ్యప్ప స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనం తరం ఆలయ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, బొర్రా ఉమామహేశ్వరరావు, గోపీచంద్, శ్రీహరి తదితరులు అయ్యప్ప శరణు ఘోష నడుమ మక రజ్యోతి వెలిగించారు. విశేషంగా పాల్గొన్న భక్తు లకు సంక్రాతి సందర్భంగా అరిసెలు, తీర్థ ప్రసా దాలు అందించారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ

సంపత్ నగర్ రామాలయం ప్రాంగణం వేదికగా పాలకమండలి నిర్వహణలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ప్రచార పరిషత్ ఆధ్వర్యం లో భక్తిశ్రద్ధలతో గోపూజ నిర్వహించారు. సువాసి నులు, భక్తులు పాల్గొని ఆవుదూడలకు పూలమా లలు వేశారు. పసుపు, గంధం, కుంకుమ, వస్త్రా లతో సాయి ఆచార్యుల వేద మంత్రాల నడుమ విశేష హారతితో సేవించుకున్నారు. కార్యక్రమం లో వేద పండితులు కె. నాగరాజశర్మ, ముత్తి శ్రీనివాసరావు, పసుపులేటి శేషు బాబు, దండు వేణుగోపాల్, ఎం. ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు భోగిపళ్లు, పేదలకు అన్నదానం చేశారు.

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

నెహ్రూనగర్: తెలుగు సంస్కృతీ, సంప్రదాయా లకు ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. 56వ డివిజన్ పరి ధిలోని నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ అయిశెట్టి కన కదుర్గ ఆధ్వర్యంలో అయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సంక్రాంతి సం బరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి అంబటి రాంబాబు, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, డెప్యూటీ మేయర్ షేక్ సజీల పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు ఎక్కువగా పల్లె, గ్రామీణ వాతావరణంలో నిర్వహిస్తుంటారన్నారు. నగరాల్లో కూడా తెలుగు సంస్కృతీ, సంప్రదాయాల్ని తెలియజేస్తూ నిర్వ హించడం అభినందనీయమని తెలిపారు. అనం తరం పలు ఆటల పోటీల విజేతలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కర్ణుమా, అయిశెట్టి శ్రీనివాస రావు, సలాం పాల్గొన్నారు.

సిబ్బంది సహకారం మరువలేనిది: మేయర్

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీ ఆర్ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి సం బరాల విజయవంతంలో భాగస్వామ్యం అయిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులతో పాటు నగర ప్రజల సహకారం కూడా మరు వలేనిదని నగర్ మేయర్ కావటి శివ నాగ మనో హర్ నాయుడు ప్రశంసించారు. ఆదివారం సంబ రాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా సిబ్బం దికి అవార్డులు అందజేసి అభినందించారు. సం బరాల్లో భాగస్వాములైన ఈవెంట్ ఆర్గనైజర్ కాసుల కృష్ణంరాజు, కళాకారులు, అధికారులు, లైటింగ్, మైక్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, ఎన్టీఆర్ స్టేడియం సిబ్బంది సహకారం మరువలే నిదని మేయర్ కొనియాడారు. సంబరాల నిర్వ హణకు సహకరించిన స్పాన్సర్స్‌కు నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సిబ్బందికి అవార్డులు అందజేసి అభినందిస్తున్న మేయర్ కావటి



బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం నిర్వహిస్తున్న మస్తానయ్య



ఆలయ ప్రాంగణంలో గంగిరెద్దు విన్యాసాలు



వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెలిగించిన మకరజ్యోతి



సంపత్‌నగర్ రామాలయంలో గోపూజ



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులతో మంత్రి అంబటి రాంబాబు

తల్లీబిడ్డ ఆరోగ్య రక్షణే ధ్యేయం

- జింఖానా ప్రతినిధుల వెల్లడి
- జీజీహెచ్‌లో మాతా శిశు సంరక్షణ వార్డు పరిశీలన

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో రూ. 85 కోట్లతో తల్లీబిడ్డ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా నిర్మిస్తున్న మాతా శిశు సంరక్షణ వార్డును సోమవారం గుం టూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, జింఖానా ప్రతినిధులు పరిశీలించారు. అమెరికా నుంచి వచ్చిన జింఖానా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, జింఖానా స్థానిక కో– ఆర్డినేటర్లు డాక్టర్ వెనిగళ్ల బాలభాస్కర రావు, డాక్టర్ పి.వి.హనుమంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జింఖానా ప్రతినిధులు మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ వార్డు నిర్మాణం కోసం ఎన్నారై రామచంద్రరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 20 కోట్లు విరాళం ఇచ్చారని తెలిపారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద మాతాశిశుసంర క్షణ కేంద్రాన్ని గుంటూరుజీజీహెచ్‌లో నిర్మిస్తు న్నామని చెప్పారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే జీజీహెచ్ పేరు రాష్ట్రస్థాయిలో మారుమోగుతోంద న్నారు. నిధుల సమీకరణ చేస్తున్నామని, ఎవరైనా విరాళాల రూపంలో నిధులు అందించవచ్చని తెలి పారు. ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ భవనం నిర్మాణం పూర్తిగా జింఖానా చేయడం అభినందనీ యమన్నారు. ప్రభుత్వం నుంచి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టి జీజీహెచ్‌లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని ఆయన సూచించారు.



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జింఖానా ప్రతినిధులు, ఎమ్మెల్యే ముస్తఫా, ఆసుపత్రి అధికారులు

ప్రతిభావంతులు ఆకాశమే హద్దుగా ఎదగాలి

ఆదాయ పన్నుశాఖ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జాస్తి కృష్ణకిశోర్

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రతిభావంతులైన విద్యా ర్థులు ఆకాశమే హద్దుగా జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని భువనేశ్వర్‌కు చెందిన ఆదాయపు పన్ను శాఖ ఇన్వెస్టిగేషన్ విభాగ ప్రధాన డైరెక్టర్ జాస్తి కృష్ణకిశోర్ తెలిపారు. జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో ఆది వారం కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో 292 మంది విద్యార్థులకు రూ.43 లక్షల ఉపకార వేతనాల్ని పంపిణీ చేశారు. కృష్ణకిశోర్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదనే సూక్తిని నిజం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రతిభే కొలమానంగా ఉపకార వేతనాల్ని అం దుకోవడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా జీవితంలో ఉన్నతస్థా యిలో రాణించాలని సూచించారు. ఉపకార వేత నాలకు ఎంపికైన వారిలో విద్యార్థినులు ఎక్కువ సంఖ్యలో ఉండటం అభినందనీయమని, ఉక్కు సంకల్పంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని చెప్పారు. సొసైటీ చైర్మన్ డాక్టర్ కొండబోలు బసవ పున్నయ్య మాట్లాడుతూ పేద, ప్రతిభ కలిగిన అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు కొంత వరకైనా సహాయం అందించాలనే ఆశయం తో 2003లో స్థాపించిన కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా గత 20 ఏళ్లలో 4,500 మం ది విద్యార్థులకు రూ.6 కోట్ల ఉపకార వేతనాల్ని పంపిణీ చేసినట్లు చెప్పారు. సొసైటీ కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 20వ ఉపకార వేతన పంపిణీలో భాగంగా డిగ్రీ, పీజీ చదువు తున్న 292 మంది విద్యార్థులకు రూ.43 లక్షలను చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు సొసైటీకి రూ.10 లక్షలు విరాళాన్ని ప్రకటించారు. నాట్కో ఫార్మా ఉపాధ్యక్షుడు నన్నపనేని సదాశివ రావు రూ.5 లక్షల విరాళాన్ని అందజేసి, సంస్థ తరఫున రూ.50 లక్షలు పూర్తి చేశారు. సొసైటీ కోశాధికారి డాక్టర్ పుట్టగుంట వేణుగోపాలరావు (కెనడా) మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన డాక్టర్ జాస్తి వేంకటేశ్వర్లు ప్రోత్సాహంతో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలనే ఆశయంతో డాక్టర్ కొండబోలు బసవపున్నయ్యతో పాటు మరి కొందరు ప్రధాన దాతలుగా సొసైటీని స్థాపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, వడ్లమూడి గోవర్ధనరావు, నామినేని కోటేశ్వరరావు, నామినేని కోటేశ్వరరావు, కావూరి రవిచంద్ర, రాయపాటి గోపాలకృష్ణ, సామినేని కోటేశ్వరరావు, కొర్రపాటి రామారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఉపకారవేతన చెక్కు అందజేస్తున్న కృష్ణకిశోర్

పండుగ పూట దేవాలయాల్లో చోరీ

తాడేపల్లి రూరల్: కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో పండుగ రోజున రెండు దేవా లయాల్లో చోరీ ఘటనలు చోటుచేసుకు న్నాయి. సోమవారం తెల్లవారుజామున పెనుమాక వందేమాతరం హైస్కూల్ సెం టర్‌లోని బ్రహ్మంగారి గుడి, అదే గ్రామానికి చెందిన మెడికల్ షాప్ వద్ద గల రాములవారి దేవస్థానంలో హుండీలను దొంగలు ధ్వంసం చేశారు. రామాలయం దేవస్థానం వద్ద ఉన్న హుండీని వెల్డింగ్‌లు తొలగించి అక్కడి నుంచి తీసుకుని వెళ్లిపో యారు. బ్రహ్మంగారి గుడిలో హుండీని బయటకు తీసుకు వచ్చి దానిలో ఉన్న డబ్బులు దొంగిలించి పారిపోయినట్లు ఆన వాళ్లు కనిపిస్తున్నాయి. రామాలయం వద్ద సీసీ కెమెరాల్లో దొంగతానికి పాల్పడ్డ వ్యక్తి గతంలో తుళ్లూరు మండలం మందడం గ్రామంలోని సాయిబాబాబా గుడిలో దొం గతనం చేసిన వ్యక్తిగా రామాలయ దేవ స్థాన చైర్మన్ మన్నం అప్పాజీ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన ఈ ఘటనపై దేవాలయం వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

శివాలయం హుండీ కానుకల లెక్కింపు రేపు

తాడేపల్లి రూరల్: మంగళగిరి పట్టణ పరి ధిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వ రస్వామి దేవస్థానం ముఖ మండపంపై ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు స్వామి వార్లకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు హుండీ లెక్కింపు కార్యక్ర మంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

వాల్తేరు వీరయ్యకు విశేష ఆదరణ

దర్శకుడు కొల్లి బాబి

తాడేపల్లి రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలైన చిరంజీవి నటించిన చిత్రం వాల్తేరు వీరయ్య సినిమా ఘన విజయం సాధించడంతో దర్శకుడు కొల్లి బాబి ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలి పారు. సోమవారం దర్శకుడు గుంటూరు నుంచి విజయవాడ వెళ్తుండగా కాజ టోల్‌గేటు వద్ద చిరం జీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆయన్ను కలిసి బాబిని సత్కరించారు. కొల్లి బాబీ మాట్లాడుతూ వాల్తేరు వీరయ్య సినిమాలో నటిం చిన చిరంజీవి, రవితేజ రికార్డులు బద్దలు కొట్టార ని, వారిద్దరూ కాంబినేషన్‌లో సినిమా చాలా బాగా వచ్చిందని, ప్రేక్షకులు వారిద్దరినీ ఆదరించి మంచి కలెక్షన్లు ఇస్తున్నారని, ప్రేక్షక దేవుళ్లకు మా యూనిట్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.



దర్శకుడు కొల్లి బాబిని సత్కరిస్తున్న చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్

వెంకటపాలెం టీటీడీ ఆలయంలో వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్

వెంకటపాలెం(తాడికొండ): నానాటికీ పెరుగు తున్న భక్తుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని వెంకటపాలెం టీటీడీ ఆలయంలో వసతుల కల్పనకు టీటీడీతో మాట్లాడి కృషి చేస్తానని ఎమ్మె ల్సీ, ప్రభుత్వ విప్, గుంటూరు జిల్లా పార్టీ అధ్య క్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. సోమవారం తుళ్లూరు మండలం వెంకటపాలెం లోని టీటీడీ ఆలయాన్ని సందర్శించిన ఆయన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్త లతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటపాలెం తిరుమల తిరుపతి దేవస్థానానికి గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు.

పండుగల నేపథ్యంలో భక్తులు అధిక సం ఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు. పెరుగుతున్న రద్దీకి తగినట్లుగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే భక్తులు ఇంకా పెరిగే అవకాశం ఉందని ఈ మేరకు టీటీడీ వారితో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా నన్నారు. ఆయనకు తుళ్ళూరు మండలానికి చెం దిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు స్వాగతం పలికి సంక్రాంతి, భోగి పండుగ శుభా కాంక్షలు తెలిపారు.



ప్రత్యేక పూజల అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులతో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

స్పీడ్ బ్రేకర్ తెచ్చిన తిప్పలు

ఇద్దరు యువకులకు గాయాలు

తాడేపల్లి రూరల్(దుగ్గిరాల): తెనాలి– మంగళ గిరి రహదారిలో స్పీడ్ బ్రేకర్ వల్ల ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవారం దుగ్గిరాల గ్రామంలోని యాదవ పాలెంకు చెందిన జగదీష్, గోపీ నందివెలుగు నుంచి దుగ్గిరాలకు వేర్వేరు ద్విచక్ర వాహనా లపై వస్తున్నారు. తెనాలి మంగళగిరి రహదా రిలో ఈమని లాకుల వద్ద స్పీడ్ బ్రేకర్ ఉంది. స్పీడ్ బ్రేకర్ వద్ద గోపి బ్రేక్ వేయడంతో జగదీష్ వేగంగా వచ్చి గోపి ద్విచక్ర వాహ నాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో జగదీష్ ముందుకు పడి తీవ్ర గాయాల పాల య్యాడు. గోపికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న దుగ్గి రాల 108 సిబ్బంది అక్కడకు చేరుకుని ఇ.ఎం.టి ఆనంద్, హరిబాబు ప్రథమ చికిత్స నిర్వహించి తెనాలి ఏరియా ఆసుపత్రికి జగదీష్‌ను తరలించారు.

